



VICTORY

విక్టరీ

# మంచిమాటలు

ఈశ్వర్
Cell : 9948023503

ఇమ్మడిశెట్టి అక్కేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్
11-16-32, సింగరాజువారి వీధి, కొత్తపేట,
విజయవాడ-520 001.

# మంచిమాటలు

ఈశ్వర్

Cell : 9948023503

ఇమ్మడిశెట్టి అక్కేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ 11-16-32, సింగరాజువారి వీధి, కొత్తపేట,

విజయవాడ-520 001.

## పునః సూక్తి

ఇదమంధం తమః కృత్స్నంజాయేత భువన త్రయంయది శబ్దాహ్వాయం జ్యోతిరా సంసారం నదీప్యతే - దండి శబ్దం అనే జ్యోతి లేకపోతే మూడు ప్రపంచాలు అంధకార బంధురంగా ఉండేవని దండ్యాచార్యుని వచనం. మూడు లోకాలు శబ్దంతోటే నడుస్తున్నాయి. అలాంటి శబ్దమేవాక్కు అదే మాట. అయితే ఆమాట మంచిమాటయితే సూక్తి అవుతుంది. మనప్రాచీన వాఙ్మయాధారాలైన వేద పురాణ ఇతిహాసాలలో సూక్తులకు కొదవలేదు. అసలు ధర్మార్థకామమోక్షాలనే చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధి సమాస్తానికి మన ప్రాచీన వాఙ్మయమే మూలం కదా !

ప్రాచీన భారతీయ వేద పురాణ ఇతిహాస ధారను అంతటిని గ్రహించటానికి, మనన పఠనాలు చేసుకొనటానికి సామాన్యులకు అంతగా అవకాశం దొరకక పోవచ్చు. అందుకు సాంసారిక ఈతి బాధలు, సమయాభావము, మొదలైన ఎన్నో కారణాలు ఉండవచ్చు. అందుకే సామాన్యుల కోసం ఈ మహాధార అనుశ్రుతంగా రావాలంటే ఏదోఒక వాహిక అవసరం. ఆ వాహిక మహాపురుషుల వాక్కుల ద్వారా మనకు లభిస్తున్నది. ఇలాంటి మహాపురుషులలో

స్వామి శ్రీ ఈశ్వర్ గారు ఒకరు. వారు అనేక సందర్భాలలో తమ ముఖంనుండి వెలువడిన ఎన్నో ఉపదేశాలలోని మంచిమాటలను కొన్నింటిని జిజ్ఞాసువులు గ్రంధస్థం చేశారు. శ్రీ స్వామివారి ఆ మంచి మాటలు లేక సూక్తుల సమాహారమే ఈ పుస్తకం. ఇలాంటి పుస్తకాలు మన తెలుగు భాషలో చాలా కొద్దిగానే ఉన్నాయి. ఆ కొరతను తీర్చటానికా అన్నట్లుగా శ్రీ స్వామివారు ఈ

గ్రంధాన్ని సంకలితం చేయించటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నది. ఇందులోని అనేక సూక్తులు చాలా ఉపదేశయుతంగా ఉండటమేకాదు. సందర్భోచితంగా కూడా ఉన్నాయి. ఒకటి చూడండి "కోరికలనే లగేజి తగ్గించు/శాంతి అనే రైలులో సుఖంగా ప్రయాణించు." **(Less Luggage more comfort)** అనేది రైలు ప్రయాణానికే కాదు జీవనప్రయాణానికి కూడా ముఖ్యమే కదా ! ఇలాంటి సూక్తులు ఇంకా ఎన్నింటినో ఇందులో శ్రీ ఈశ్వర్ గారు సమకూర్చారు. ఇలాంటి ఉత్తమగ్రంథం, సూక్తిరత్నాకరాన్ని ప్రకటించటానికి మాకు అవకాశం ఇచ్చిన స్వామివారికి అనేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. ఇలాంటి అనేక మంచి పుస్తకాలు ప్రకటించటానికి అర్ధ అంగబలాలను సమకూర్చు కొనటానికి శ్రీస్వామివారి ఆశీస్సుల కొరకు అర్ధిస్తూ .....అనేక నమస్కారములతో

ఐ. రామకుమార్ విక్టరీ పబ్లిషర్స్

************************************************************

# మంచి మాటలు

1. భోగభాగ్యములు లేవని - చింతించకు దరిద్రబాధలు లేవని - సంతోషించు

2. తల ఉన్న వాడికి - తలనొప్పి సహజం సంపదలు ఉన్నవాడికి - సమస్యలూ సహజం

3. మితిమీరిన ఆశలు మతి చెడిన ఊహలు మనిషికి గతి లేకుండ - చేస్తాయి

4. మరచిపోలేని మంచిపని - ఒక్కటైనా చేయుము మానవత్వానికి మాధుర్యాన్ని -

చేకూర్చుము

5. సవాలక్ష సంపదలు ఉన్నా - శాంతి లేకున్న సమస్తం సున్న

6. తృప్తి గల వానికి - కొంచెమున్నా భాగ్యమే తృప్తి లేని వానికి - ఎంతున్నా దౌర్భాగ్యమే

7. దురదృష్టమని - దిగజారిపోకు అదృష్టముపై - ఆశ వదులుకోకు

8. కొంపలు ముంచే - కోపాన్ని దరిచేర్చవద్దు కోపానికి బానిస కావద్దు కోపాన్ని నీ బానిసగా

మార్చుకొనుట మరువవద్దు

కోపమా! కాస్త - అద్దము చూసుకో

9. నింద నిజమైతే - సరి దిద్దుకో లేకుంటే - నవ్వి ఊరుకో

10. దీర్ఘ జీవితం కన్నా - దివ్య జీవితం మిన్న

11. తేలు కుట్టిందని - చింతించకు పాము కరవనందుకు - సంతోషించు

12. ఉన్నదానిలో కొంత దానధర్మాలకు కేటాయించు అదియే నీకు మరు - జన్మకు ఉపకరించు

13. ఉపకారం చేయలేకపోయినా అపకారం తలపెట్టకు

14. భారమంతా భగవంతునిదే ప్రయత్న లోపం చేసి అనే భావన మంచిదే

సోమరితనానికి చోటివ్వకు

15. కోటాను కోట్ల - నీ ధనరాసులను చూచి మురిసిపోవద్దు - విర్రవీగవద్దు ఎన్ని కోట్లున్నా

ఊపిరి పోగానే - ఊరి బయట పారేస్తారని మరువవద్దు

16. నోరుందని - చెడు వాగి నోటికి - కంపు అంటించుకోకు

నోరు జారవద్దు - మంచిమాటలు మరవవద్దు

17. దేవుని పూజించు - ప్రాణులకు సహకరించు పూజలతో పనిపూర్తి అయినదని భావించకు

పరోపకారమే పరమాత్మ పూజగ భావించు

18. మతం కన్నా మానవత్వం మిన్న - మానవత్వం లేని మతం సున్న. మతపిచ్చి, కులపిచ్చి,

ప్రాంతీయ పిచ్చితో - మానవత్వానికి మలినం అంటించవద్దు.

19. అసూయను పెంచి పోషించకు ప్రేమను - త్రుంచి పారేయకు

అసూయ అనే అంటువ్యాధికి ప్రేమే దివ్యౌషధమని మరువకు

20. ఆశ అధికమైతే - అగచాట్లు ఎక్కువ ఆశ లేని వానికే ఆనందం ఎక్కువ

21. చింతలు మానమని చిత్రవధ చేస్తాయి చింతలు లేనివాడు సంతలో కూడ నిద్రపోగలడు

చింతలతో చింతించు వాడు A.C గదిలో కూడా నిద్రమాత్ర లేనిదే నిద్రపోలేడు

22. నీవు మరణించినా - ప్రజల హృదయాలలో జీవించాలని భావించు నీవు జీవించినా -

ప్రజల హృదయాలలో మరణించ రాదని గ్రహించు నీ చావుకు ప్రజలు - ఎదురు చూడకుండా

ప్రవర్తించు

23. ఎవరి వద్ద తలవంచనని గర్వించకు మంగలి వద్ద - వంచక తప్పదని మరువకు

24. మనిషన్నాక - మర్యాదుండాలి అది లేకపోతే - పశువై యుండాలి

25. మనస్సును - గాయ పరచవద్దు మనిషికి - చేటు తేవద్దు

26. అనైతికంగ - ప్రవర్తించకు నైతికంగ - పతనమవ్వకు

27. కక్షను - కొనసాగించకు కరుణను వదులుకోకు

28. నమస్కారం - సంస్కారానికి చిహ్నం సంస్కారం లేని వ్యక్తి - నమస్కారం చేయలేడు

29. లక్షాధికారికి - చాలదను బాధ - భిక్షాధికారికి - ఆకలి బాధ - ఆకలి బాధను - ఎవరైనా

తీర్చవచ్చును ఎంత ఉన్నా చాలదను బాధ ఎవరు తీర్చలేని వ్యధ

30. బాధలు - భగవంతుడు ఇచ్చినవి అనకు చేసిన పాపానికి - ప్రతిఫలమని మరవకు

31. రామా అంటారు - రాక్షసులుగ ప్రవర్తిస్తారు సత్యనారాయణ వ్రతాలు - చేస్తారు

సత్యము మాత్రము - పలకనంటారు అహింసను గురించి - వివరిస్తారు

హింసను మాత్రము వదలనంటారు.

32. ఇంటి పేరు - సుగంధం నోటి నిండా - దుర్గంధం అతని పేరు -

సత్యమూర్తి అసత్యమే - అతని నిత్య వృత్తి - ఇట్టిదే - లోక ప్రవృత్తి

33. డబ్బు కొన్నిటికే - పరిమితమని మరువకు - డబ్బు కొరకు - గడ్డి తినకు

డబ్బు అనే - జబ్బు పడకు - పరలోకానికి - పట్టుకెళ్ళలేవు

ఇహలోకములో - ఖర్చు పెట్టలేవు - తినీ తినక - దాచేస్తావు

ఎవడో వచ్చి - దోచేస్తాడు. - అంతపని జరిగాక - ఏడుస్తూ క్షోభిస్తావు

34. ఆయాసమైనా - ఆశయం మంచిదై యుండాలి

ఆశయం మంచిదైతే - ఆలస్యం చేయక అమలు పరచు

35. ఎదిగిన కొద్దీ - ఒదిగి యుండు - ఒదిగిన కొద్దీ - ఉన్నతే ఉంది

36. విధిరాత అని ఊరుకోకు - ప్రయత్నం నుండి - జారుకోకు

37. జీవితం ఇంతే అనుకుంటే - నరకం - ఇంకా ఎంతో వుందనుకుంటేనే - స్వర్గం

38. మృగజాతులు దోచుకోవు - దాచుకోవు - దోచుకునే స్వార్థం - దాచుకునే దౌర్భాగ్యం

మానవత్వానికే - కళంకం

39. కోరికలనే - లగేజీ తగ్గించు - శాంతి అనే రైలులో - సుఖంగా ప్రయాణించు

40. వృథా ఖర్చు - తగ్గించు ఆ డబ్బు - అవసరాలకు హెచ్చించు

అనవసరంగ ఖర్చుచేసే - డబ్బుతో ఎందరి అవసరాలనో - తీర్చవచ్చని గ్రహించు

41. అంతటా ఉన్న దేవుడు - గుడిలోనే ఉన్నాడనకు గుడిలో కొబ్బరికాయ - కొట్టక పోయినా పరవాలేదు ప్రాణుల తలకాయ మాత్రం - కొట్టకు సాటి మనిషికి సహకరించు - అదియే దైవ పూజగా భావించు

42. మంచి చేయుటకు మంచి ముహూర్తం కొరకు ఎదురుచూడకు రోజులో - ఒక్కరికైనా సహకరించుము ఆ రోజుకు - సార్థకత చేకూర్చుము.

43. నీవు తిన్నది - మట్టి పాలని గ్రహించు ఇతరుల కిచ్చినది - నీ ఖాతాలో జమయగునని గమనించు జీవించుటకై - తినుము తినుటకు - జీవించకుము

44. సంపదల కన్న - ఆరోగ్యం మిన్న ఆరోగ్యం లేని - ఐశ్వర్యం సున్న

45. ఓర్పుతో - సహజీవనం చేద్దాం ఫలితం - తియ్యగ ఉండునని భావిద్దాం

46. కారు లేదని - చింత వద్దు కాళ్ళున్నాయని - సంతోషిద్దాం

47. పాముతో - ఆడుకున్నా ప్రమాదం తక్కువన్నా పాపముతో ఆడుకుంటే - ప్రమాదం ఎక్కువన్నా

48. నేతి బీరకాయలో - నెయ్యిలేదు పెరుగు తోటకూరలో - పెరుగు లేదు

మైసూరు బజ్జిలో - మైసూరు లేదు మనుష్యులైన కొందరిలో - మానవత్వం లేదు

49. మానవత్వం - వికసిస్తే దైవత్వం - ప్రకాశిస్తుంది

50. చెక్కర - చేదుగ వుందంటావా! నీ నాలుకకు జబ్బు వుందంటారు

మంచి పనులు - నీకు నచ్చలేదంటావా! నీకు - పిచ్చి పట్టిందంటారు

51. ఎన్ని విద్యలు నేర్చినా - నదిలో ఈత అవసరం ఎన్ని సంపదలున్నా - దైవసంపద అవసరం

52. ఉదయాన్నే - వదులుతున్నాం ప్రతిదినం అది వదలకపోతే - ఆరోగ్యానికి హానికరం నీకు ఉన్నదానిలో కొంత - వదలుకో అనుదినం పేదవారికి అదే - కొంత ఉపయోగకరం వదులుటలోనే వుంది - ఆనందం అదే భగవంతుని - ఆదేశం

53. న్యాయ సంపాదనతో - గంజి త్రాగినను అమృతమే అన్యాయ సంపాదనతో - ఏమి తిన్నను విషమే

54. పిలువని పేరంటానికి పోక పోయినా పరవాలేదు ఇల్లు కాలిన, ఒళ్ళు కాలినా - పిలువక పోయినా పోయి రక్షించు అపదలో ఆదుకొనుటకు - ఆహ్వానము అక్కరలేదని గ్రహించు

55. ఎవరూ కోరనివి - మృత్యువు, ముసలితనము, కష్ట నష్టాలు అందరూ కోరేవి - ఆయుస్సు, ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, అధికారం

56. పొరపాటు చేసి గ్రహపాటని - సమర్ధించుకోకు పొరపాటును పెంచి - పోషించకు అంతులేని పొరపాట్లు చేసి - అనంతమైన అవస్తలు పడకు

57. ఆరోగ్యమే - మహాభగ్యము అదే అందరి - సౌభాగ్యము

58. ప్రేమను పెంచు - మంచిని పంచు మనిషిగ - బ్రతుకు

59. మంచి పనులే - స్థిరాస్థులు అవి లేనివన్ని - వృథావ్యవస్థలు వృథావ్యవస్థలు

60. ఇంట్లో - కలతలకు ఊర్లో కలహాలకు - నోరే కారణం నోటిని - అదుపులో ఉంచుము కలహాలకు - చోటులేకుండ చేయుము

61. కాలిలో ముల్లు గుచ్చుకున్న - చేయి సహకరించును పరుల బాధను నీ బాధగ భావించి నీవు సహకరించుము అనేకత్వములో ఏకత్వమంటే - ఇదియేయని గ్రహించుము

62. సహనం చేదుగవున్ననను - ఫలితం మధురమే అని భావించు

63. ధీర్ఘ జీవితం కన్నా - దివ్య జీవితం మిన్న

64. దారి తప్పి నడిస్తే - ప్రమాదం నీతి తప్పి నడిస్తే - మరీ ప్రమాదం

65. దయగల హృదయమే - దైవ మందిరం

66. దేవుని - పూజించక పోయినా జీవుని - బాధించకు నాయనా

67. చేసిన మేలు - వృథా కాదు చేసిన కీడు - తప్పి పోదు

68. అన్ని వదిలిన వాడు - సన్యాసి ఏది వదలని వాడు - సన్నాసి సద్గుణాలతో - సన్యాసి కావాలి బుద్ధులు - మంచివైతే మంచివైతే ఏ గుడ్డ అయినా - ఫరవాలేదు

69. మనో మాలిన్యం - పోవాలి మంచి మార్గంలో - నడవాలి ఇదే సాధు జీవితానికి - సోపానం కావాలి

70. సకల సద్గుణ రాశియే - సన్యాసి అట్టి సన్యాసియే - సమాజ శ్రేయోభిలాషి

71. అన్నిటికంటే సులభం - ఎదుటివాని తప్పు ఎత్తి చూపడం అన్నిటికంటే కష్టం - తన తప్పు తెలుసు కోవడం

72. ఇతరులు నీకు చేసిన అపకారము - మరచిపొమ్ము ఇతరులకు నీవు చేసిన ఉపకారము - మరచిపొమ్ము

73. నడవడి మంచిదైతే - నలుగురైనా వెంట ఉంటారు ఎవరున్నా లేకున్నా - నలుగురైనా ఉండాలి మనకు వారే చివరి మోతకు - అవసరమని తెలిసికోవాలి మనము

74. ఏ పని చేయక పోయినా పరవా లేదు చెడు పనులు చేసి - చెడిపోకు

75. అప్పు చేసి - తప్పు చేయకు తప్పు చేసి - తంటాలు పడకు

76. పూజలు చేసే - చేతుల కన్నా సాయం చేసే - చేతులు మిన్న పూజలతో - పుణ్యాం రావచ్చు

సాయంతో - సఫలం కావచ్చు

77. అహం వుంటే - అందరూ దూషిస్తారు దాసోహమంటే - అందరూ చేర దీస్తారు

78. గర్వం వద్దు - నిగర్వం ముద్దు

79.. భగవంతుని - మరవకండి భక్తిని - వదలకండి ఆపదలో ఆదుకొనుట - అలవరచుకోండి

80. మంచినే పెంచు మంచినే పంచు ఇదే సర్వమత సారమని - గమనించు

81. దేవుడికి - దండం పెట్టుము తల్లిదండ్రులకు అన్నం, దండం రెండూ పెట్టుము

82. శాంతితో - సహజీవనం సర్వులకు - శుభ జీవనం

83. మనిషన్నాక - మానవత్వం ఉండాలి పశుత్వం పోవాలి - ప్రేమతత్వం పెరగాలి

అహింసా తత్వం - అమలు కావాలి హింసను పూర్తిగ - విడనాడాలి జీవకారుణ్యానికి - జీవం

పోయాలి ఎదుటి వాని బాధను - తన బాధగా స్వీకరించాలి

84. బాధలు తొలగించేవారు - బంధువులు బాధలు కలిగించేవారు - రాబందువులు

ధన బలం కన్నా - దాన బలం మిన్న

85. గుళ్ళు గోపురాలు తిరిగే వారంతా - భక్తులు కారు జట్టు పెంచుకున్న వారంతా

యోగుల కారు ఎర్ర గుడ్డ ధరించిన వారంతా - స్వాములు కారు

జీవకారుణ్యం కలిగిన వారే - జీవన్ముక్తులు

86. పనికి అంతూ లేదు - అకాశానికి హద్దూ లేదు అప్పుకు పద్దూ లేదు - సోమరికి ఏదీ లేదు

87. మానవా - దుర్గుణములు దుర్గుణములు మానవా

88. కల్లా కపటం లేని - మనస్సులో కమలాక్షుడే - కాపురముంటాడు

89. ప్రేమ తత్వం - పెంచండి రాక్షసత్వం - త్రుంచండి అరాచకత్వం - అణచండి

సాత్వికత్వం - పంచండి

90. సమస్యలు జటిలమైనవే - కావచ్చు పరిష్కరించ గలనని - భావించు

ప్రతి సమస్యకు పరిష్కారముందని - ఊహించు పరిష్కరించుటకు మనస్సును - ప్రేరేపించు

సాటి మనిషికి సహకరించు - స్వామి సేవగ భావించు

91. సహృదయంముతో - సహాయమందించు సహాయమందించు

సహాయమే - సంపదగా భావించు

92. నమస్కారంతో - సంస్కరించుకో సభ్యత సంస్కారం - సర్వులకు అవసరం అని తెలుసుకో

93. మెరిసేదంతా - బంగారం కాదు కురిసేదంతా - మంచు కాదు చూచిందంతా నిజం కాదు

విన్నదంతా - యధార్థం కాదు యధార్థమే - సిద్ధాంతమై యుండాలి

94. ఆగ్రహం - అనవసరం నిగ్రహం - అవసరం ఆగ్రహం కలిగిందా నిగ్రహం అవలంభించు

నిగ్రహం అవలంభించితివా - నిర్మలత్వం సాధించినట్లే

95. విన రాని మాటలు వినకు - అనరాని మాటలు అనకు

96. దైవ బలం పెంచండి రాక్షస బలం - త్రుంచండి భయమును వదలండి

97. ఆచరణ లేని వేదాంతం - జీర్ణం కాని ఆహారం వంటిది

98. జ్ఞానమే - సుగుణము అజ్ఞానమే - దుర్గుణము

99. పేదల దుస్థితిని చూచి - మనస్సు క్షోభిస్తుందా! అట్లైన - నీవు మహాత్ముడవే

100. పరుల సుఖాన్ని చూచి - అసూయ చెందకు

వారి ఆనందాన్ని - అభినందించుట మరవకు

101. పరులకు సాయము చేయుటకు - ప్రాణాలను ఫణంగ పెట్టుము

పరులను వేదించుటకు - ప్రాణాలను వదలకు

102. తప్పును ఒప్పు చేయుటకు - సవాలక్ష తప్పులు చేయకు

తప్పును ఒప్పుకొని - సవరించుకొని నిశ్చింతగ నుండుము

103. భగవంతుని మరపించే - భోగాల కన్నా భగవంతుని గుర్తుకు తెచ్చే - బాధలే మిన్న

104. దేవుడి పేరుతో - దండుకోవద్దు దేవుడిచ్చిందేదో - దేవుని బిడ్డలకే అర్పించు

105. మనిషిని మనిషి దోచుకోవటం - రాక్షసత్వం మనిషి

సాటి మనిషికి సహాయముచేయడం - మానవత్వం

106. ప్రయత్నంతో వచ్చేది - మోక్షము అప్రయత్నంగా వచ్చేది - మృత్యువు

107. నిదానమే ప్రధానం - కొన్నింటికే ప్రాధాన్యం

అన్నిటికి నిదానం - అనబోకు ఇల్లు కాలితే - నిదానంగా నీళ్ళు పోయకు

నిదానమే ప్రధానమనే - సమాధానం చెప్పకు

108. తృప్తి లేని వాడు - స్వర్గంలో కూడ సుఖంగా వుండలేడు

109. నీతులు బోధించేవారు - ఎక్కువైనారు ఆచరించేవారు - అరుదైనారు

110. కష్టాలను ఓర్చుకో - నష్టాలను త్రెంచుకో సంతోషాన్ని - పంచుకో

111. నీ కోసమే జీవించకు జనం కోసం కూడ జీవించు

112. మనస్సును వశపరచుకున్నచో - కోరికలు అదుపులోకి వచ్చును

కోరికలు అదుపులోనికి వచ్చినచో - మనశ్శాంతి మన చెంతకు వచ్చును

113. మనిషీ నీ హృదయమే - మోసం కావాలంటుంది అది - విలాసం

పాపమన్నది రుచికి - పాయసం దాని ఫలితమే అశాంతికి - నివాసం

మనసన్నది చెదిరిపోయే పాదరసం - మనిషి ఎందుకు నీకీ - ప్రయాసం

***************************************************

మంచి మాటలు మొత్తం 966 మిగతావి వరుసగా ఇస్తాము